# 'మోర్'లో ప్రయివేటు లేబుల్ ఉత్పత్తులు

ప్రజాశక్తి - చినగదిలి

మోర్ సూపర్‌మార్కెట్‌లో ప్రయివేటు లేబుల్ ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించినట్లు ఆదిత్య బిర్లాగ్రూప్ సిఇఒ థామస్ వర్గెస్ చెప్పారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రయివేటు లేబుళ్ల ద్వారా కొనుగోలుచేసేవారికి ప్రయోజనాలు చేకూర్చనున్నట్లు చెప్పారు. నాణ్యతలో రాజీలేకుండా పూర్తి హామీ ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో రిటైలింగ్, ప్రయివేటు బ్రాండులకు మార్కెట్‌లో షేర్ పెరుగుతుందని చెప్పారు. రానున్న నాలుగైదేళ్లలో మార్కెట్‌లో 30 నుంచి 40శాతం వాటాలను పొందనున్నట్లు చెప్పారు. మోర్‌సూపర్ మార్కెట్ దక్షిణ భారతంలో రిటైల్ రంగంలో మంచిపట్టు సాధించిందని, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో 377 స్టోర్లు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 150 స్టోర్‌లుండగా విశాఖలో 30 స్టోర్‌లున్నాయని చెప్పారు. విలేకరుల సమావేశంలో ఆదిత్య రిటైల్ మార్కెటింగ్ అండ్ బ్రాండింగ్ హెడ్ ఉమాతల్‌రెజ కూడా పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆధిత్య బిర్లాగ్రూప్ సిఇఒ థామస్ వర్గెస్